## మంచిర్యాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో

# అభివృద్ధి చేసింది బీఆర్ఎస్సే



మంచిర్యాలలో ప్రచారంలో నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే దివాకర్‌రావు

- ప్రజల సంక్షేమానికి కృషి చేసిన వారినే గెలిపించండి
- మంచిర్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు



సీసీసీ నస్పూర్ : బీఆర్ఎస్ ప్రచారంలో భాగంగా సీసీసీ చౌరస్తాలో కోలాట ప్రదర్శనలో మహిళలు

మంచిర్యాలటౌన్, నవంబర్ 15: మంచిర్యాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన వారినే ఈ ఎన్నికల్లో ఆదరించాలని ప్రజలను ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు కోరారు. బుధవారం మంచిర్యాల పట్టణంలోని పాతమంచిర్యాలలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్యతో కలిసి ఇంటింటా ముమ్మర ప్రచారం చేశారు. ప్రజలను కలుస్తూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. జిల్లా కేంద్రాన్ని అభివృద్ధి చేయడంతో పాటు అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేసిన తనను మళ్లీ ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి అయిన తనను గెలిపించాలని కోరారు. ఇప్పటికే మంచిర్యాల జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ప్రధాన రహదారులపై రూ. 4 కోట్లతో జంక్షన్లను ఏర్పాటు చేస్తామని, త్వరలోనే అవి పూర్తవుతాయని, సున్నంబట్టి వాడ నుంచి ఇందారం క్రాస్ వరకు రోడ్డు వెడల్పు పనులు పూర్తికావచ్చాయని, వాహనాలు సాఫీగా వెళ్తున్నాయని తెలిపారు. సెంట్రల్ లైటింగ్ సిస్టం వెలుగులతో కొత్తదనాన్ని సంతరించుకున్నదని చెప్పారు. ఐబీ చౌరస్తానుంచి శ్రీనివాస గార్డెన్ వరకు ఆరు వరుసల రహదారి పనులు ప్రారంభమయ్యాయని, త్వరలోనే ఈ పనులు కూడా పూర్తవుతాయన్నారు. ఈ సారి ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ రూపొందించిన మ్యానిఫెస్టో పేదల జీవితాల్లో వెలుగులు నింపే విధంగా ఉన్నదని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలోనే మీ ముందుకు వచ్చే ఇతర పార్టీల నాయకుల మాటలు నమ్మవద్దని, ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉంటేనే మన రాష్ట్రం, మన జిల్లాలు, మన పట్టణాలు, గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బొలిశెట్టి కిషన్, ఎర్రం తిరుపతి, పెంట సత్యం, శెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

**నాగసముద్రంలో బతుకమ్మ ఆడుతూ ప్రచారం..**

దండేపల్లి, నవంబర్ 15: దండేపల్లి మండలంలోని నాగసముద్రంలో మంచిర్యాల ఎమ్మెల్యే అభ్యర్థి నడిపెల్లి దివాకర్‌రావుకు మద్దతుగా బుధవారం బీఆర్ఎస్ యూత్ నాయకులు ప్రచారం చేశారు. మహిళలు బతుకమ్మ ఆడుతూ కారు గుర్తుకు ఓటేస్తామని, సర్కారు ప్రవేశపెట్టిన పథకాలను పాటల రూపంలో పాడి వివరించారు. మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రేని శ్రీనివాస్, స్థానిక నాయకులు పూదరి రమణ య్యా, దండేపల్లి మండల బీఆర్ఎస్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో 20మంది చేరిక..**

దండేపల్లి, నవంబర్15: ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ యువనాయకుడు నడిపెల్లి విజిత్‌రావు అన్నారు. మండలంలోని పాతమామిడిపెల్లికి చెందిన 20 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి విజిత్‌రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అనిల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, లక్షెట్టిపేట జడ్పీటీసీ ముత్తె సత్తయ్య, నాయకులు సుధాకర్, పత్తిపాక సంతోష్, నలిమెల మహేశ్, సుధీర్‌వర్మ ఉన్నారు.

**రంగపేటలో..**


లక్షెట్టిపేట, నవంబర్ 15: మండలంలోని రంగపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యుడు కోడి జుట్టు స్వామితో పాటు సుమారు 20 యువకులు అదే విధంగా బలరావుపేట గ్రామానికి చెందిన మరో 20 మంది యువకులు బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన యువకులకు లక్షెట్టిపేటలో ఎమ్మెల్యే తనయుడు నడిపల్లి విజిత్‌రావు, జడ్పీటీసీ ముత్తె సత్తయ్య పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం యువకులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని మన మంచిర్యాల నియోజకవర్గంలో రౌడీల పాలన వద్దని దివాకర్‌రావు గెలుపే తమ లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. పార్టీలో చేరిన యువకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చుంచు చిన్నయ్య, డీసీఎమ్మెస్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు అంకతి గంగాధర్, వెంకటేశ్, చిప్పకుర్తి నారాయణ, సురేందర్‌రెడ్డి, వెల్తపు శ్రీకర్, వెంకట్రావు, రావుల ప్రసాద్, సుధాకర్ పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ గెలిస్తే నస్పూర్ మరింత అభివృద్ధి**

సీసీసీ నస్పూర్, నవంబర్ 15: బీఆర్ఎస్ పార్టీ గెలిస్తే నస్పూర్ పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని బీఆర్ఎస్ మంచిర్యాల ఎమ్మెల్యే అభ్యర్థి నడిపెల్లి దివాకర్‌రావు పేర్కొన్నారు. బుధవారం నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు సభను సీసీసీలో నిర్వహించారు. సీసీసీ టౌన్‌షిప్ చౌరస్తాలో మహిళలు కోలాటాల ప్రదర్శనలు, నృత్యాలు చేస్తు ర్యాలీగా సభాస్థలికి చేరుకున్నారు. ఈ సందర్భంగా దివాకర్‌రావు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించినట్లు తెలిపారు. నస్పూర్ మున్సిపాలిటీలో ఒక వైపు సింగరేణి, మరోవైపు ప్రభుత్వ నిధులతో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలంతా అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, నడిపెల్లి ట్రస్ట్ చైర్మన్ విజిత్‌రావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, కార్యదర్శి మేరుగు పవన్, కౌన్సిలర్లు బోయ మల్లయ్య, బేర సత్యనారాయణ, పూదరి కుమార్, కోఆప్షన్ సభ్యులు నాసర్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షులు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, కేంద్ర ఉపాధ్యక్షులు డీకొండ అన్నయ్య, పట్టణ పార్టీ మహిళా అధ్యక్షురాలు రౌతు రజిత, మద్దె చేరాలు, అమృత రాజ్‌కుమార్, జక్కుల రాజేశం, హైమద్, రఫీక్‌ఖాన్, బాకం నగేష్, ఖాసీం, పంబాల ఎర్రయ్య, జక్కుల కుమార్, రుకుం తిరుమల్, తదితరులున్నారు.

**రూ.100 చీర కావాలా ?..అభివృద్ధి కావాలా ?**

హాజీపూర్, నవంబర్ 15 : కాంగ్రెస్ నాయకుడు, పేకాట క్లబ్ నడిపే ప్రేంసాగర్ రావు ఇచ్చే వంద రూపాయల చీర కావాల్నా...కేసీఆర్ చేసే అభివృద్ధి కావాల్నా అని ఎమ్మెల్యే దివాకర్‌రావు అన్నారు. బుధవారం రాత్రి మండలంలోని పడ్తన్‌పల్లి, కర్ణమామిడి గ్రామాల సర్పంచ్‌లు ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై మాట్లాడుతూ ఆరేండ్లలో ఎమ్మెల్సీ పదవీ కాలం లో ఎప్పుడైనా ప్రేంసాగర్ రావు మీ గ్రామాలకు వచ్చాడా అని ప్రజలను అడిగారు. కాంగ్రెస్ పార్టీ గెలువక ముందే గెలుస్తున్నామని, గెలిచినాక మీ సంగతి చెబుతామని అంటున్నరు కానీ కాంగ్రెస్ గెలిచేది లేదు, సచ్చేది లేదని ఎద్దేవా చేశారు. ఎన్నికల కౌటింగ్ తర్వాత ముల్లే మూట సర్దుకొని హైదరాబాద్‌కు పోవుడేనన్నారు. చేయికి ఓటేస్తే మూడు గంటల కరెంటు ఇస్తరట, మూడు గంటల కరెంట్ కావాలా ? 24 గంటల కరెంట్ కావాలా? అని ప్రజలను అడగగా 24గంటల కరెంటు కావాలని నినదించారు. అనంతరం ఆయా గ్రామాల సర్పంచ్‌లు కొట్టె మహేందర్, గోళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ పూస్కూరి శిల్ప జడ్పీటిసీగా గెలిచి, ఆమె భర్త శ్రీనివాస రావు రైతు బంధు సమితి కన్వీనర్‌గా ఉండి పార్టీపై నిందలు వేసి ద్రోహం చేసి కాంగ్రెస్‌లోకి పోయారన్నారు. పేకాట క్లబ్ నడిపిగా వచ్చిన పాపపు డబ్బుతో చీరలు పంచుతున్నాడని అవి తీసుకుంటే మంచిది కాదని ఆరోపించారు. మండల అధ్యక్షుడు మొగిళి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కొట్టె సత్తయ్య, బుద్ధిపల్లి సర్పంచ్ అన్నం మధుసూదన్‌రెడ్డి, నాయకులు కర్ణమామిడి, పడ్తన పల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.



సీసీసీ నస్పూర్ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు



దండేపల్లి : విజిత్‌రావు సమక్షంలో పార్టీలో చేరుతున్న నాయకులు



లక్షెట్టిపేట : బీఆర్ఎస్‌లో చేరిన యువకులతో జడ్పీటీసీ సత్తయ్య, నడిపల్లి విజిత్‌రావు

## ఖానాపూర్ అభ్యర్థి జాన్సన్ నాయక్‌కు మద్దతుగా ప్రచారం



బాదంపెల్లిలో భూక్యా జాన్సన్‌నాయక్‌ను గెలిపించాలని ప్రచారం చేస్తున్న మహిళా నాయకులు

జన్నారం, నవంబర్ 15 : మండలంలోని బాదంపెల్లి, పొన్కల్ పట్టణంలో ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు కొత్త తిరుపతి, ఆనందం, అన్నెం కాంతమణి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సీపతి అనందం, అల్లం సతీశ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**తిమ్మాపూర్‌లో..**

జన్నారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిని 50 మంది మహిళలు బుధవారం ఖానాపూర్‌కు వెళ్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి భూక్యా జాన్సన్‌నాయక్ పార్టీ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. తనను గెలిపిస్తే గ్రామంలో సమస్యలన్నీ పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో కార్యర్తలు పాల్గొన్నారు.

## తపాలాపూర్‌లో మద్యం పట్టివేత

జన్నారం, నవంబర్ 15 మండలంలోని తపాలాపూర్‌లో అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తూ రాంటెంకి లక్ష్మి ఇంట్లో రూ.18, 249వేల విలువైన మద్యాన్ని పట్టుకున్నట్లు లక్షెట్టిపేట ఎక్సైజ్ సీఐ సాయిబాబాతెలిపారు. బుధవారం ముందుగా అందిన సమాచారం మేరకు తమ సిబ్బంది గ్రామానికి రాంటెంకి లక్ష్మి ఇంట్లో తనిఖీలు నిర్వహించగా మద్య బాటిళ్లు లభించాయని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## రేపు ఎస్‌జీఎఫ్ జిల్లా, జోనల్ సెలక్షన్స్

మంచిర్యాల అర్బన్, నవంబర్ 15 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) షటిల్ బ్యాడ్మింటన్ అండర్ 14, 17 బాల, బాలికల జిల్లా, జోనల్ స్థాయి సెలక్షన్స్ ఈ నెల 17న పట్టణంలోని రంగపేటలో గల బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహించనున్నట్లు ఎస్‌జీఎఫ్ సెక్రటరీ పరిమళ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం పది గంటలకు క్రీడాకారులు బోనాఫైడ్, అధార్ కార్డు, గత ఏడాది ప్రోగ్రెస్ కార్డు, నాలుగు ఎలిజిబిలిటీ ఫారాలతో హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు సెల్ నంబర్ 98491 58627లో సంప్రదించవచ్చున్నారు.